


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 169 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 23 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :169 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 23 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేందుకు

# జగన్ కుట్ర

## మంత్రి నిమ్మల రామానాయుడు

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారి ప్రతిష్టను భంగపరిచేలా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు పన్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంతో పాటు యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని రసాయనాల మిశ్రమంతో అపవిత్రం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని మంత్రి విమర్శించారు. లడ్డూ తయారీలో నెయ్యికి బదులు రసాయనాలు కలిశాయని సీబీఐ తన ఛార్జిషీట్‌లో పేర్కొన్నా, జగన్ ఏ మొహం పెట్టుకుని మాట్లాడు తున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన శ్రీవారి పటాలను శాసనమండలిలో ప్లకార్డులుగా ప్రదర్శించడం దారుణమని, ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని మండిపడ్డారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం..**

పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. పాలకొల్లులో రూ. 4.43 కోట్ల విలువైన పనులకు - మిగతా2లో

# టెక్నాలజీ పెరిగినా మీ 'హ్యూమన్ టచ్'కు సాటిలేదు

## గ్రామీణ డాక్ సేవక్‌లపై సీఎం చంద్రబాబు ప్రశంసలు

- గ్రామీణ డాక్ సేవకుల సేవలు అమూల్యం అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని సమర్థతపై ప్రశంసలు
- ఏపీలోని 17,000 మంది డాక్ సేవకులకు ఎలక్ట్రిక్ సైకిళ్లు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి
- రాష్ట్ర ప్రభుత్వ సేవలను కూడా డాక్ సేవకుల ద్వారా అందిస్తామని హామీ
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో పోస్టల్ ఉద్యోగులదే కీలక పాత్ర అని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**టెక్నాలజీ ఎంత అభివృద్ధి సాధించినా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి అందుబాటులోకి వచ్చినా, గ్రామీణ ప్రాంతాల్లో మానవతా స్ఫూర్తితో సేవలు అందించే గ్రామీణ డాక్ సేవకులకు ప్రత్యామ్నాయం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమని, వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం నాడు గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్‌లతో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసానిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పాత రోజులను గుర్తుచేసుకున్నారు. ఒకప్పుడు ఉత్తరాలు, మనీ ఆర్డర్లు, ఇతర సమాచారం కోసం ప్రతి ఒక్కరూ పోస్ట్‌మ్యాన్‌పైనే ఆధారపడేవారని, బ్యాంకులు లేని రోజుల్లో ఆర్థిక లావాదేవీలకు కూడా ఇండియా పోస్టే కీలక మాధ్యమంగా ఉండేదని తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కూడా సమరయోధుల మధ్య సమాచారాన్ని చేరవేసి పరోక్షంగా కీలక పాత్ర పోషించిన వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

**కేంద్ర మంత్రులపై ప్రశంసల వర్షం**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించిన ఉన్నత విద్యావంతుడని, రాజవంశంలో పుట్టినా అత్యంత పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని కొనియాడారు. సింధియా నాయనమ్మ, గ్వాలియర్ రాజమాత విజయరాజే సింధియాతో తనకు మంచి అనుబంధం ఉందని, ఆమె ఎన్టీ రామారావుగారికి అత్యంత సన్నిహితురాలని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా, సింధియా తండ్రి మాధవరావు సింధియాతో కూడా కలిసి పనిచేశానని, ఆయన నిరాడంబరత, నిజాయతీ గొప్పవని అన్నారు. సింధియా పూర్వీకుల గ్రామమైన 'సింధియా' విశాఖపట్నం గాజువాక సమీపంలో ఉండటం ఆనందంగా ఉందని, వారి కుటుంబానికి ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న ఈ అనుబంధం గొప్పదని పేర్కొన్నారు. మరో కేంద్ర మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసానిని ప్రశంసిస్తూ, ఒక వైద్యుడిగా, ఐటీ నిపుణుడిగా అమెరికాలో అపారమైన సంపద సృష్టించి, ఇప్పుడు పార్లమెంటులో అత్యంత సంపన్న ఎంపీగా ప్రజాసేవకు - మిగతా2లో



# జగన్ హిందూ వ్యతిరేకి..

## అసెంబ్లీ చర్చకు రావాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సవాల

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిప్పులు చెరిగా రు. జగన్ ఒక 'హిందూ వ్యతిరేకి' అని, ఆయ నకు హిందూ - మిగతా2లో



# ఏపీలో లడ్డూ సమస్య తప్ప ఇంకేమీ లేవా?

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో లడ్డూ సమస్య తప్ప ఇంకేమీ లేవా అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. జగన్ పై, వైసీపీ నేతలపై బురద చల్లడమే చంద్రబాబు లక్ష్యమా అని అన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పినా కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని - మిగతా2లో

# ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు...

## పదవీ విరమణ వరకూ వేటు!



- ఐపీఎస్ సునీల్ కుమార్‌పై కొనసాగనున్న సస్పెన్షన్
- ప్రభుత్వం కీలక ఉత్తర్వులు
- రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రధాన ఆరోపణలు
- సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వాదన

- మిగతా2లో

# రాబోయే 24 గంటల్లో అల్పపీడనం

## ఈ జిల్లాల్లో దంచికొడుతున్న భారీ వర్షం

**పెన్ పవర్ డెస్క్:**వాతావరణ శాఖ అలర్ట్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడ ౼న ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఆదివారం మధ్యాహ్నం తర్వాత వర్షాలు కురుస్తున్నాయి. ఏపీలోని అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడటంతో - మిగతా2లో



## మన టెక్నాలజీ చూసి ప్రపంచ దేశాలు

# ఆశ్చర్యపోయాయి

## 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ

- ఏఐ సదస్సు ద్వారా అద్భుతమైన సామర్థ్యాలను ప్రపంచానికి చూపించామన్న మోదీ
- జంతువుల చికిత్సకు, పురాతన గ్రంథాల సంరక్షణ కోసం ఏఐ వినియోగం చూసి ఆశ్చర్యపోయారన్న మోదీ
- సైబర్ నేరాల పట్ల హెచ్చరిక జారీ చేసిన నరేంద్ర మోదీ
- 10 నెలల చిన్నారి అవయవదానానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులకు ప్రశంసలు

**పెన్ పవర్ డెస్క్:**న్యూఢిల్లీలోని భారత్ మండ౼పంలో ఇటీవల ముగిసిన 'ఏఐ ఇంపాక్ట్' సదస్సుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. దీని ద్వారా కృత్రిమ మేధ రంగంలో భారతదేశ అద్భుతమైన సామర్థ్యాలను ప్రపంచానికి చూపించామని అన్నారు. ఆదివారం 131వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ దేశాలను ఆకర్షించిందని అన్నారు. ఈ సదస్సులో ముఖ్యంగా మన రెండు ఆవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయని తెలిపారు. జంతువుల చికిత్సకు వాటిని ట్రాక్ చేయడానికి - మిగతా2లో



# దేశంలోనే వేగవంతమైన మెట్రో... మీరట్‌లో ప్రారంభించిన ప్రధాని మోదీ

- గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనున్న మెట్రో
- నమో భారత్ రైలు సేవలను కూడా ప్రారంభించిన ప్రధాని మోదీ
- పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన ఢిల్లీ-మీరట్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్

**పెన్ పవర్ డెస్క్:** దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో సేవలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఈ సర్వీసులను లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది. మీరట్ మెట్రో సేవలు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆధునిక రవాణా వ్యవస్థతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు - మిగతా2లో




# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

## అగ్రనేతలు లొంగుబాటు

- లొంగిపోయిన మావోయిస్టు నాయకులు దేవ్ జీ, మల్లారెడ్డి
- తెలంగాణ ఎస్ఐబీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు
- వీరితో పాటు 16 మంది లొంగుబాటు

- మిగతా2లో

**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి భద్రతా బలగాలకు సరెండర్ అయ్యారు. దేవ్ జీ మావోయిస్టు పార్టీ జనరల్



- మిగతా2లో

## 35వ వార్డు పూర్ణ మార్కెట్‌లో జీరో వేస్ట్ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణ



విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 22:35వ వార్డు పూర్ణ మార్కెట్‌లో జీరో వేస్ట్ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జీఎంసీ అధికారులు ఘనంగా నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం మరియు వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్, 35వ వార్డు అధ్యక్షుడు బుచ్చ రాము రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో స్టేట్ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ సీఎం రమణ, ఏఎంహెచ్ఓ, సానిటరీ ఇన్స్పెక్టర్, 35వ వార్డు టిడిపి సెక్రటరీ బత్తి మంగరాజు, 35వ వార్డు జనసేన అధ్యక్షుడు లంకె త్రినాథ్, 35వ వార్డు బీజేపీ అధ్యక్షుడు బొందల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

అదనంగా, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అధికారులు మార్కెట్ ప్రాంతంలో పరిశుభ్రత నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, చెత్త వర్గీకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జీరో వేస్ట్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

## ఆధార్ లేక విద్యకు దూరమవుతున్న గిరిజన చిన్నారులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 22**:అడవులు, కొండల మధ్యలో ఉన్న చిన్న గిరిజన గ్రామం చేటరాయి (గూడెం పంచాయితీ పరిధి)లో నివసిస్తున్న ఐదు కుటుంబాల పది మంది చిన్నారులు ఆధార్ కార్డుల లేమితో విద్యకు దూరమవుతున్నారు. గూడెం కొత్త వీధి పంచాయితీ కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో మొత్తం ఐదు కుటుంబాలు కలిపి 28 మంది నివసిస్తున్నారు. అందులో పది మంది చిన్నారులు ఉన్నారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, ఈ పది మంది పిల్లల్లో ఇద్దరు 78 సంవత్సరాల వయస్సు గలవారు కాగా, మిగతా పిల్లలు 2 నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారు. పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు ఆసక్తి ఉన్నప్పటికీ, ఆధార్ కార్డు లేకపోవడంతో పాఠశాలల్లో చేర్పు సాధ్యంకాకపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు చెబుతున్న వివరాల ప్రకారం, పిల్లల పేర్లపై రెండు మూడు సార్లు ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తిచేసినా, ఇప్పటివరకు కార్డులు అందలేదని తెలిపారు.సంబంధిత అధికారులను సంప్రదించినా సరైన స్పందన లేకపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి బాలబాలికకు విద్య హక్కు ఉన్నప్పటికీ, ప్రాథమిక గుర్తింపు పత్రాల లేమి కారణంగా చిన్నారులు పాఠశాల విద్యకు దూరమవడం ఆందోళనకరంగా మారింది. అంతేకాక, ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడి సేవలు, ఆరోగ్య సదుపాయాలు కూడా ఆధార్ ఆధారంగానే అందుతున్న పరిస్థితిలో ఈ కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.వెంటనే ప్రత్యేక శిబిరం నిర్వహించి చిన్నారులకు ఆధార్ కార్డులు జారీ చేయాలని, విద్యా హక్కు కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సమస్యపై జిల్లా యంత్రాంగం స్పందించి, సంబంధిత అధికారులను గ్రామానికి పంపించి ఆధార్ నమోదు పూర్తి చేసి పిల్లలకు విద్యావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## చీపురుపల్లిలో కనకమహాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవం ఘనారంభం


**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా హాజరు**

**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** చీపురుపల్లి పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమ హాలక్ష్మి అమ్మవారి 28వ వార్షిక జాతర మహో త్సవాలు ఆదివారం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుటుంబ సమేతంగా హాజరయ్యారు.చిన్న శ్రీను తన సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ యువ జన విభాగ అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కుమార్తె సిరమ్మతో కలిసి అమ్మవారిని దర్శిం చుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానిం చారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనా లు స్వీకరించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ కనకమహాలక్ష్మి అమ్మవారి కృపా కటాక్షాలు జిల్లా ప్రజలందరిపై నిలిచి ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పి లి అనంత్, ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు వరహాల నాయుడు, ఎంపీటీసీ వలిరెడ్డి లక్ష్మణ్, ఇప్పిలి గోవిందు, సూరి కుమార్, రాజారావు, బెల్లాన త్రినాథ్, మంగళగిరి శీను, సురేష్, ము ల్లు రాంబాబు, సత్తిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దివాకర్ల కుటుంబ వివాహ వేడుకల్లో సిరమ్మ సందడి



**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** నగరంలోని లో శనివారం దివాకర్ల కుటుంబానికి చెందిన వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.సత్య శ్రీనివాసరావు, లక్ష్మీకామేశ్వరి దంపతుల ఏకైక సుపుత్రిక చి.వి. వెంకటవల్లి కామేశ్వరి వివాహ మహోత్సవం కుటుంబ స భ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సా హాలతో జరిగింది.వారి ఆహ్వానం మేరకు ఉమ్మ డి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియో జకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ వేడు కలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె పట్టు వస్త్రాలను అందజే సి, దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సంస్థ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో వైభవంగా కొనసాగాయి.

## అప్పులపై లెక్కలు చెప్పండి ఖర్చుల వివరాలు వెల్లడించండి

**కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో చేసిన అప్పులపై స్పష్టమైన లెక్కలు చెప్పాలని, బడ్జెట్ కేటాయింపులతో పాటు ఏయే రంగాలకు ఎంత మొత్తంలో ఖర్చు చేశారో ప్రజల ముందుంచాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని పార్టీ నగర కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ఆదాయ వృద్ధిలో ఆంధ్రప్రదే శ్ దేశంలోనే అట్టడుగున ఉందని కాగ్ నివేదిక లు చెబుతున్నప్పటికీ, 11.09 శాతం జీఎస్డీపీ వృద్ధి సాధించామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టిం చడమేనని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర రెవెన్యూ వృద్ధి కేవలం 1.97 శాతమే ఉంటే జీఎస్డీపీ వృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.20 నెలల్లోనే రాష్ట్ర అప్పులు రూ. 3.28 లక్షల కోట్లకు పైగా చేరాయని, వైఎస్సా ర్సీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పు రూ.3.39 లక్షల కోట్లేనని బడ్జెట్ సాక్షిగా వెల్లడైందని గుర్తు చేశారు. గతంలో రూ.14 లక్షల కోట్ల అప్పులు చేశారని తప్పుడు ప్రచారం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు నిజాలు ఒప్పుకుంటున్నా రని అన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో పన్ను, పన్నేతర ఆదాయ అంచనాలు రూ.1,25,126 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.1,11,8 60 కోట్లకు తగ్గించారని తెలిపారు. మొదటి తొమ్మిది నెలల్లో రూ.67,459 కోట్లు మాత్రమే వచ్చిన నేపథ్యంలో మిగిలిన మూడు నెలల్లో భారీగా ఆదాయం సాధించడం సాధ్యమా అని ప్రశ్నించారు. ఈ ఏడాది రూ.3,32,205 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి, రూ.78,868 కోట్ల ద్రవ్యలో టు, రూ.22 వేల కోట్ల రెవెన్యూ లోటు చూపించ డం ఆందోళనకరమని అన్నారు.సూపర్ సిక్స్ హామీల అమలుపై కూడా ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పింఛన్ వంటి హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులే లేవని పేర్కొన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీ కూడా నెరవేర్చలేకపోయారని అన్నారు.వైఎస్సార్సీపీ హయాంలో గ్రామ సచివాలయాల ఏర్పాటు, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు, మెడికల్ కాలేజీలు, పోర్టులు, ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలతో సంపద సృష్టించామని చెప్పారు. డీబీటీ ద్వారా రూ .2.75 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు.రాష్ట్రాన్ని అభివృ ద్ధి దిశగా తీసుకెళ్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అప్పుల భారం మాత్రమే పెంచిందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని కుంభా రవిబాబు ఆరోపించారు.



## ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక



- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.
- ఎంపీడీవో కె ధర్మారావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 22.** మండల కేంద్రంలో ప్రతీ సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక నిర్వహించబడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె ధర్మారావు అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అన్ని రకాల పిర్యాదులు స్వీకరించి పరిష్కరించబడుతుందన్నారు. కావున ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కార వేదికలో అందరు మండలస్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## శ్రీశ్రీ పైడిమాంబ పండుగకు ముస్తాబైన పరవాడ.

- పండుగ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన సర్పంచ్ సిరిపురపు

**పరవాడ :పెన్ పవర్: ఫిబ్రవరి 22:** పరవాడ గ్రామ ప్రజల ఆరాధ్య దైవత పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవానికి పరవాడ గ్రామం సర్వం సిద్ధమైంది. ఈ నెల 22, 23, 24 తేదీలలో అత్యంత వైభవంగా జరగనున్న ఈ వేడుకల కోసం సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామం పురవీధులను విద్యుత్ కాంతులతో అందంగా తీర్చిదిద్దారు. మంగళవారం పండుగ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనం కల్పించేలా భారీకేడ్లు, నిర్మించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల కోసం మజ్జిగ,తాగునీరు, ప్రసాద వితరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తోంది. జాతర ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు జాతర వేదికపై నగదు బహుమతులు ప్రధానం చేయనున్నారు. సోమ, మంగళవారాల్లో సత్య హరిచంద్ర పౌరాణిక నాటకం తో పాటు 6 స్టేజీలపై డ్యాన్స్ హంగామా ప్రదర్శనలు, జాతర రోజు రాత్రి 11 గంటలకు శారద కళామందిరం వేదికపై పై సవానికి సంకెళ్లు" అనే సాంఘిక నాటక ప్రదర్శన ప్రేక్షకులను అలరించనున్నాయి. జాతరలో ప్రధాన ఘట్టమైన అమ్మవారి బోనాల ఊరేగింపు మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరగనుంది. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కళ్లు చెదిరే బాణాసంచా ప్రదర్శనతో ఉత్సవం అట్టహాసంగా సాగనుంది. ఇప్పటికే గ్రామంలో పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నపిల్లలకు క్రీడా పోటీలు పలువురుని ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవ సందర్భంగా ఏర్పాటు చేయనున్న వివిధ సాంస్కృత కార్యక్రమాలు భక్తులను, గ్రామస్తులను కొనవిందు చేయనున్నాయి.స్థానిక పెద్దలు, నాయకులు, యువత పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉత్సవంలోభాగస్వాములై అమ్మవారి జాతరను జయప్రదం చేయాలని సర్పంచ్ అప్పలనాయుడు కోరారు.



# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మండల కన్వీనర్.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 22 పెన్ పవర్.** కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శివలింగాల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు. గుమ్మలక్ష్మీపురం మండలం గౌడుగూడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన కోటిలింగేశ్వర స్వామి శివలింగాల ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆయన సతీమణి నీరజ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శివలింగాలకు అభిషేకాలు చేశారు. మండల లో ప్రజలందరూ సంక్షేమంగా, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రోగ్రామ్ కమిటీ కోఆర్డినేటర్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 22 పెన్ పవర్.** గుండె సమస్యకు గురైన శిష్టా నాగేశ్వరరావును పరామర్శించిన ప్రభుత్వ విప్. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రోగ్రామ్ కమిటీ జోన్-1 కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శిష్టా నాగేశ్వరరావు హార్ట్ స్ట్రోక్‌కు గురయ్యారు. ప్రస్తుతం ఆయన మణిపాల్ ఆసుపత్రి, విజయవాడలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం నాడు ఆసుపత్రికి వెళ్లి నాగేశ్వరరావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎమ్మెల్యే మానవత్వం చాటారు. పార్టీ కార్యకర్తల ఆరోగ్యం పట్ల తమ కట్టుబాటును తెలియజేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు త్వరగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి పాల్గొనాలని ఆకాంక్షించారు.

# జనసైనికుల నిత్య అన్నదాన కార్యక్రమం



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 21) :** నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో నిరంతర అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన జిల్లా కార్యదర్శి హరినాథ్ ఆధ్వర్యంలో కార్యాలయంలో నిరంతరం అనాథలకు, అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం కొనసాగడం హర్షణీయమన్నారు. జనసేన పార్టీ ఆశయాలు, అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

- ప్రతీ వారం రెవెన్యూ క్లినిక్
- మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లోనూ అర్జీల స్వీకరణ
- 1100 కాల్ సెంటర్, ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి వెల్లడి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 22:** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్య గురించి ఖచ్చితమైన మరియు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.

అర్జీదారులు గమనించాల్సినవి: సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి.

గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు.

అర్జీలో పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.

డిజిటల్ పర్యవేక్షణ:

అర్జీదారులు తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం కింది సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ వివరించారు:

ూమీా అలర్ట్: సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుని ఫోన్ నంబర్‌కు మెసేజ్ వస్తుంది.

వాట్సాప్ & పోస్ట్: నోటీసులు, ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇంటి చిరునామాకు కూడా పంపిస్తారు.

మున్సిపల్/మండల స్థాయిలో: జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చు.

'మీ కోసం' 1100 కాల్ సెంటర్: అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్టేటస్ తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని, అలాగే,

ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు.

జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

................

ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆడిటోరియంలో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు.

ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.

రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి




- 27న చలో ఐటిడిఏను జయప్రదం చేయండి
- పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, కార్యదర్శి కె నర్సయ్య.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 22.** పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని చలో ఐటిడిఏ కార్యక్రమని జయప్రదం చెయ్యాలని ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, కార్యదర్శి కె నర్సయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కె నర్సయ్య మాట్లాడుతూ.. పీఎం జన్మన్ స్కీమ్ 2023 న భారత ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ స్కీం పాడేరు జిల్లాలో అత్యంత వెనుకబడిన పివిటిజి తెగల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పక్క గృహాలు మంజూరు చేస్తూ ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల బకాయి సొమ్ము విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 27 శుక్రవారం ఉదయం 10 గంటలకు పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వహించే ధర్నాకు పీఎం జన్మన్ లబ్ధిదారులు తరలిరావాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలుపునిస్తోందన్నారు. 18753 మంది లబ్ధిదారులకు సి.ఎం ప్రకటించిన లక్ష రూపాయల సొమ్ము వెంటనే చెల్లించాలని, పాడేరు ఐటీడీఏ పరిధిలో సుమారు 28570 వేల మంది పివిటిజీలకు జిల్లాలో ఇళ్లు మంజూరు చేశారన్నారు. ఒక్కొక్కరికీ 2.39 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని, కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇళ్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు పెంచక పోవడంతో పివిటిజి ప్రజలు అప్పులు పాలయ్యారన్నారు. బకాయి సొమ్ము కోట్లాది రూపాయలు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల ఇళ్లు నిర్మాణం పూర్తికాలేదని, గృహాలులేక వర్షాలు, చలి తీవ్రతకు లబ్దిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. పిఎంజన్మన్ హౌసింగ్ స్కిమ్కు అర్హత కలిగిన 3480 మందికి తక్షణమే ఇళ్ళులు మంజూరు చేయాలని, పేద గిరిజనులకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలనీ, పివిటిజి తెగలకు పిఎం జన్మన్ స్కీమ్ తరహా పేద గిరిజనులకు గ్రామీణ హౌసింగ్ స్కిమ్ క్రింద అర్హత కలిగిన 15వేల మందికి ఇళ్లు నిర్మాణానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లో నూటికి 98 శాతం మంది అటవీ వ్యవసాయ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదలే అని, సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జి జీనబంద్, వి సుబ్బారావు, కె డోంబురు, సీతారామ్, జి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిఘా కెమెరాల నడుమ ఇంటర్ పరీక్షలు

- పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు:
- చీఫ్ సూపరింటెండెంట్ వి. శంకరరావు



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, ఫిబ్రవరి 22:** జీకే వీధి మండలంలోని సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని చీఫ్ సూపరింటెండెంట్ వి. శంకరరావు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, ఇంటర్ మొదటి సంవత్సరం 45 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 49 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కనీసం ఒక గంట ముందుగా హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. నిబంధనలు తూచా తప్పక పాటించాలని విద్యార్థులకు హెచ్చరించారు. మాస్ కాపీయింగ్‌ను పూర్తిగా నిరోధించేందుకు పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, పరీక్షా కేంద్ర పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. కేంద్రం చుట్టుపక్కల అనుమతి లేని వ్యక్తులు సంచరించరాదని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలపై ముందస్తు చర్యలు చేపట్టినట్లు చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు.

# విశాఖలో టీడీపీ ఆగ్రహ స్వరం

జగన్ తీరు హిందువుల మనోభావాలకు విరుద్ధమని పల్లా విమర్శలు






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** రాష్ట్ర రాజకీయాల్లో మతపరమైన అంశాలపై మరోసారి మాటల యుద్ధం చెలరేగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం విశాఖలో నిర్వహించిన మీడియా సమా వేశంలో వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మో హన్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. హిందూ మతం, దేవాలయాల పట్ల అనాదరణ చూపుతున్నారని ఆరోపిస్తూ ఆయన వ్యాఖ్యలు చేశారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పల్లా మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పేరుతో రాజకీయాలు చేయడం తగదని పేర్కొన్నారు. శాసన మండలిలో స్వామి చిత్రప టాలతో జరిగిన నిరసన కార్యక్రమంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు ఏవైనా జరిగినట్లయితే ప్రజలు గమనిస్తారని హెచ్చరించారు.

తిరుమలలో అనుసరించాల్సిన ఆచారాలు, నియమాలను అందరూ గౌరవించాలని, ప్రజా ప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరిం చాల్సిన అవసరం ఉందని పల్లా సూచించారు. గతంలో దేవాలయాలపై దాడులు జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, వాటిపై సరైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం మాట్లాడుతూ, దేశం లో అన్ని మతాలను సమాన గౌరవంతో చూడ టం భారతీయ సంస్కృతిలో భాగమని అన్నారు. మతపరమైన సున్నిత అంశాలపై రాజకీయ లాభనష్టాల దృష్టితో వ్యవహరించడం సమంజ సం కాదని వ్యాఖ్యానించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, వైసీపీ విధానాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని అన్నారు. ఇక బీజేపీ నాయకుడు కూడా ఈ సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. మత భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం మంచిది కాదని, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.

ఈ సమావేశంలో టీడీపీ మీడియా కోఆర్డినేటర్ భైరెడ్డి పోతన రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెదవలస ఆసుపత్రిలో ఆదివారం సేవలు అంతంత మాత్రమే..!




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, ఫిబ్రవరి 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస ఆసుపత్రిలో వైద్యులు ఆదివారం అందుబాటులో ఉండక రోగులు ఇబ్బందికి గురి అవుతున్నారని స్థానిక గిరిజనులు తెలిపారు. ఆదివారం ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులు ఉన్నప్పటికీ వైద్యులు లేకపోవడంతో అత్యవసర సేవలకు ఆటంకం ఏర్పడుతుందని, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వస్తే రోగులు వెనుతిరిగాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. కనీసం ఒక్క వైద్యుడిని అయినా అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇచ్ఛాపురం నుంచి తిరుపతి వరకు దివ్యాంగుడు సైకిల్ యాత్ర




- దివ్యాంగుడి నేయ్యల ప్రసాద్ అచంచల భక్తి కి, సంకల్పానికి జనాభినందనం
- దివ్యాంగుడికి ఎమ్మెల్యే పల్లా బరోసా

**గాజువాక : పెన్, పవర్ ఫిబ్రవరి 22** ఒక కార్యం తలపెట్టి అందులో విజయం సాదించాలంటే దృడమైన సంకల్పం ఉండాలి.సంకల్పం గట్టిదితే మన విజయానికి అంగవైకల్యం కూడా ఓడిపోతుందని అని ఋజువు చేశాడు శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బోరుగం గ్రామానికి చెందిన దివ్యాంగుడు నేయ్యల ప్రసాద్. నేయ్యల ప్రసాద్ భక్తి ముందు అంగవైకల్యం కూడా తలవంచక తప్పలేదు. తన అంగవైకల్య జీవితంలో ఎన్నో కష్ట, నష్టాలను చవిచూసిన ప్రసాద్ ఇంక తనకు ఓపిక లేదు స్వామి తనకు బతకడానికి ఒక మార్గం చూపించమని ఆ కలియుగ ధైవ్యం శ్రీ వెంకటేశ్వర స్వామి ని మొక్కు కుని స్వామిని అపారమైన నమ్మకం, విశ్వాసం తోపాటు నిశ్చాలమైన భక్తి తో నిత్యం కొలవడంతో తనకు కొంత ఉపశమనం కలగడంతో స్వామి తన బాధను విన్నారని తాను పడుతున్న కష్టాలకు కొంత ఉపశమనం కలగడంతో స్వామి ని దర్శించుకొని మొక్కు తీర్చుకోవాలనే లక్ష్యంతో ఇచ్ఛాపురం నుంచి తిరుపతి వరకు దివ్యాంగుడు మూడు చక్రాల సైకిల్ యాత్ర ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మీడియతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా తన గ్రామం నుంచి ఈ విశ్వాస యాత్ర అనే దానిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం నవంబర్ మాసంలో ప్రారంభించిన ఈ విశ్వాస యాత్ర కష్టసాధ్యమైన ప్రయాణం అని అన్నారు. ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిన ఈ మహాయాత్ర ను ప్రతిరోజూ స్వామివారి ఆశీస్సులతో కిలోమీటర్ల కొద్దీ సైకిల్ నడుపుతూ ముందుకు సాగడం జరుగుతోందాన్నారు. ప్రతి మండలంలో ఎంఆర్ఓ కార్యాలయాలను సందర్శిస్తూ, అధికారుల నుండి ధృవపత్రాలు తీసుకుంటూ తన యాత్రను కొనసాగిస్తున్నానని చెప్పేరు. ఈ ప్రక్రియ ఆయన యాత్రకు ప్రత్యేకతను తెచ్చింది.

బొబ్బిలిలో ఆరోగ్య సమస్య ఎమ్మెల్యే సహాయం


యాత్రలో భాగంగా బొబ్బిలి చేరుకున్న సమయంలో ప్రసాద్ ఆరోగ్యం క్షీణించింది. ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన వెంటనే స్పందించి ఐదు రోజుల పాటు వైద్య సహాయం అందించి పరామర్శించారు. స్థానిక ప్రజలు, నాయకులు కూడా ఆయనకు తోడుగా నిలిచారు.

గాజువాక కు చేరుకోవడం జరిగిందని ఇంకా సుమారు 700 కిలోమీటర్లు పైగా ప్రయాణం చేయాలనీ అన్నారు. ప్రసాద్ తలపెట్టిన ఈ మహా యాత్ర కాదని మహా సాహస యాత్ర అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా ప్రసంశించారు. ఒక దివ్యంగుడైనప్పటికి ప్రసాద్ ఎక్కడ జీవితాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఎక్కడ భయపడకుండా తన శంకల్పన్ని గట్టిగా నమ్మకుని భగవంతుడుపై భారం వేస్తే ఆ అంగవైకల్యం ఇచ్చిన ఆ భగవంతుడు కూడా నేయ్యల ప్రసాద్ భక్తి ముందు సంకల్పం ముందు దిగిరాక తప్పలేదు అని అన్నారు. ప్రసాద్ తలపెట్టిన ఈ మహా సంకల్ప యాత్ర ఎంతో మంది కీ ఆదర్శం గా నిలుస్తుందని . ప్రసాద్ ప్రయాణించే ఈ మార్గ మధ్యంలో ఎక్కడ అతనికి ఇబ్బంది పడకుండా తన సిఫార్సు లెటర్ ఇవ్వడమే కాకుండా అవసర నిమిత్తం కొంత నగదును ఇచ్చి ప్రసాద్ తలపెట్టిన యాత్ర కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విజయవంతం అయ్యి స్వామివారి దర్శనం చేసుకొని ఆనందంగా, క్షేమంగా తన గ్రామం చేరుకోవాలని అలాగే ప్రసాద్ అతని కుటుంబం పై ఆ శ్రీనివాసుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

ప్రేరణగా నిలుస్తున్న యాత్ర

దివ్యాంగుడైనప్పటికీ ఇంత దీర్ఘ ప్రయాణాన్ని త్రిచక్ర వాహనంపై కొనసాగించడం అసాధారణ విషయం. నేయ్యల ప్రసాద్ భక్తి, పట్టుదల సమాజానికి గొప్ప సందేశాన్ని ఇస్తోంది, శరీర పరిమితులు ఉన్నా, మనసుకు పరిమితులు లేవు. ఈ యాత్ర విజయవంతంగా పూర్తవ్వాలని ఆ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## వైసిపికి దేవునితో నీచ రాజకీయాలు తగవు. వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక: పెన్ పవర్, ఫిబ్రవరి 22:**దేవుడి పటాలతో వైసిపి నీచ రాజకీయాలు చేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం లో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం ఆయన మాట్లాడుతూ శాసనమండలలో కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకొని స్వామివారి చిత్రపటాలు పట్టుకోవడం నిరసన తెలిపిన తర్వాత ఆ చిత్రపటాలు అక్కడే పడి వేయడం అత్యంత హీనమైన చర్య అని అన్నారు. ఇది జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న నీచ రాజకీయంలో ఒకటిని, కల్తీ నెయి విషయంలో దొరుకుపోయి ఎదురుదాడి చేస్తున్నారని, గత ప్రభుత్వం శ్రీవారి ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేశారని ప్రశ్నిస్తే హెరిటేజ్ పై ఆరోపణ చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు,పావాడ వెంకటరమణమూర్తి, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,అశోక్ రాజు, సుబ్బరాజు, మధు వర్మ, బంగారు రాజు, ఎ. సాయి వర్మ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ క్రికెటర్ శేఖర్ కి సియం ఆర్ ఎఫ్ సహాయం



**గాజువాక :పెన్ పవర్, ఫిబ్రవరి 22:** జింక్ మైదానంలో సీనియర్ క్రికెటర్ మరియు గాజువాక గ్రీన్స్ మాజీ క్రికెటర్ శేఖర్ కి, అనారోగ్య కారణాల దృష్ట్యా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 3 లక్షల రూపాయలు చెక్కును గాజువాక ఎమ్మెల్యే , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా, సీనియర్ క్రికెటర్ల ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ , విడిసీఎ జాయింట్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి , సీనియర్ క్రికెటర్ సాయి కుమార్, మాజీ ఆర్మీ ఉద్యోగి , సీనియర్ క్రికెటర్ నూకరాజు, ఎన్ డి వి హెడ్ కోచ్ రాజారావు, వి యస్ పి సీనియర్ క్రికెటర్ వెంకటరమణ, సీనియర్ క్రికెటర్ అండ్ న్యూస్ లీడర్ చిన్నా, సీనియర్ క్రికెటర్ శేఖర్,రఘు, గంధం నాగేష్, కృష్ణ, ధరణి, అనిల్, కిరణ్, గోమాడ వాసు, బుల్లెట్ శ్రీను, వాసు, మొల్లి రవి, అచిత్ వర్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కట్టడికి వాహనాల విస్తృత తనిఖీలు..!

- ఆదివారం సంత కావడంతో ఐటిఐ కూడలి వద్ద పోలీస్ నిఘా..
- అపరిచితులు సంచరిస్తే సమాచారమివ్వండి.
- సీలేరు ఎస్ఐ ఎండి.యాసిన్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 22:**అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జీకే వీధి మండలం సీలేరులో స్థానిక పోలీస్ ఎస్ఐ ఎండి.యాసిన్ ఆధ్వర్యంలో వరుసగా మూడోవ రోజు వాహనాల తనిఖీలు చేపట్టారు. డొంకరాయి,సీలేరు, చిత్రకొండ,దారకొండ గ్రామాలలో ఆదివారం సంత కావడంతో ఆంధ్ర –ఒడిశా సరిహద్దుల నుండి వందల గ్రామాల ప్రజలు ఈ సంతలకు హాజరవుతారు.వేలమంది వచ్చిపోయే హడావిడిలో గంజాయి అక్రమ రవాణా,ద్విచక్ర వాహనాల దొంగతనాలు జరుగుతుంటాయి.వీటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ అమిత్ బర్ధన్ ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహన తనిఖీలు చేపడుతున్నట్టు ఎస్ఐ తెలిపారు.ఎవరైనా అపరిచితులు గ్రామాలలో సంచరిస్తే సమాచారం అందించాలని ఎస్ఐ ఎండి.యాసిన్ కోరారు.

## సీ.ఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి



- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు వ్యాఖ్యలు
- పశ్చిమ నియోజకవర్గంలో సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పెన్నిధిగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ గణబాబు అన్నారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52, 90, 92వ వార్డుల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు సీ.ఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంజూరైన లబ్ధిదారులు వివరాల్లోకి వెళితే మొత్తం దమ్ము శివ చైతన్య రూ 61,968లు, మల్లెల జశ్వంత్ రూ. 79,067లు,

నక్క కార్తీక్ రూ.20,232లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స అందించేందుకు పార్టీలకు అతీతంగా, కేవలం అర్హత ఆధారంగా సీ.ఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అవసరమైన ప్రతి కుటుంబానికి తోడ్పాటు అందిస్తోందని పేర్కొన్నారు.

## వైజాగ్ ప్రీమియం లీగ్ సీజన్4కు మాస్టర్స్ బ్లాస్టర్స్ కిరీటం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :**నగరంలో ఉత్సాహభరితంగా సాగిన "వైజాగ్ ప్రీమియం లీగ్ సీజన్4" టోర్నమెంట్ ఆదివా రం ఘనంగా ముగిసింది. గీతం యూనివర్సిటీ మైదానంలో జరిగిన గ్రాండ్ ఫైనల్ పోటీల్లో మాస్టర్స్ బ్లాస్టర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి ట్రోఫీని సొంతం చేసుకుంది.

ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగావి యం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ హాజరై విజేత జట్టుకు ట్రోఫీతో పాటు రూ.2 లక్షల నగదు పురస్కారం అందజేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ఇలాంటి లీగ్‌లు మంచి వేదికలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడు తోందని పేర్కొన్నారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లు ఉత్సాహంగా పోటీ పడి ప్రేక్షకులను ఆక ట్టుకున్నాయి. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో మాస్టర్స్ బ్లాస్టర్స్ జట్టు సమిష్టి కృషితో విజయా న్ని అందుకుంది.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, రాహు ల్ తదితరులు పాల్గొన్నారు. విజేత జట్టుకు క్రీడాభిమానులు, నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## భక్తులతో ధారాలమ్మ ఆలయం కిటకిట



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ ,ఫిబ్రవరి 22:**గూడెం కొత్తవీది మండలం ధారాలమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు తాకిడి ఎక్కువగా ఉంది. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. దీంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కలు చెల్లించుకుని అక్కడే వంటలు చేసుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు వాహనాలు రహదారి పై నిలిపివేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆలయ నిర్వాహకులు చొరవ తీసుకుని వాహనాలను క్రమపద్దతిలో పార్కింగ్ చేయించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

## 19వ వార్డు జీవీఎంసీ పార్కులో జీరో వెస్ట్ అవగాహన కార్యక్రమం నిర్వహణ





**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 22:**19వ వార్డు జీవీఎంసీ పార్కులో జీరో వెస్ట్ అవగాహనతో కూడిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించబడింది. జీవీఎంసీ అధికారుల ఆహ్వానం మేరకు స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్, 35వ వార్డు అధ్యక్షుడు బుచ్చ రాము రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు ప్రజలు తడి చెత్తపొడి చెత్త వేరు చేయడం, నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జీరో వెస్ట్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అడిషనల్ కమిషనర్, ఏఎంహెచ్ఓ, ఇతర జీవీఎంసీ అధికారులు, 19వ వార్డు కార్పొరేటర్ నొల్లు నూకరత్నం, స్టేట్ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ సీఎం రమణ, జీవీఎంసీ పార్క్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవ మహోత్సవాలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెహరా భాస్కరరావు



**పెందుర్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** గ్రేటర్ విశాఖ జీవీఎంసీ, 94వ వార్డు, వెంకట సాయినగర్, నాయుడుతోటలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం 26వ వార్షికోత్సవ మహోత్సవాలు ఈరోజు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రత్యేక మహోత్సవానికి జనసేనపార్టీ నాయకులు బెహరా భాస్కరరావు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, హారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు స్వామివారికి పుష్పాంజలి ఘటించి, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు సురేష్, అట్ట శంకర్ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మహోత్సవాల్లో భాగంగా అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించబడింది. భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. ఆలయ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.

# యువత క్రీడల్లో రాణించాలి

- టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 22.** యువత క్రీడల్లో రాణించాలనీ ముంచంగిపుట్టు మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య అన్నారు. మండలంలోని పెదగూడ పంచాయతీ, పెదగూడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి పండగ మహోత్సవం సందర్బంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి, ఫైనల్ లో తలబడుతున్న ఇరువురు జట్లను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఆరోగ్యంతోపాటు, సంతోషకరమైన వాతావరణంలో జరిగే ఆటలు బంధాలను మరింత బలోపేతం చేస్తాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడల్లో రాణించి గిరిజన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి వంతాల జగదీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ కొండసీమ సింహాచలం, పంచాయతీ అధ్యక్షుడు వంతల సుభాష్,తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు పశ్చిమ శాసనసభ్యులు గణబాబు

ప్రభుత్వ విప్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** జీవీఎంసీ 92వ వార్డులో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న దమ్ము శ్రీనివాసరావు కుటుంబంలో అనుకోని విషాదం చోటుచేసుకుంది. శ్రీనివాసరావు కుమారుడు దమ్ము సాయి చైతన్య ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. వైద్య చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది.

ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు

వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. వినతిని ఎమ్మెల్యే గణబాబు స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే పంపించారు. తక్షణ స్పందనతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. గత అనుభవాన్ని గుర్తుచేసుకున్న శ్రీనివాసరావు

సుమారు ఆరు సంవత్సరాల క్రితం విధుల్లో జరిగిన ప్రమాదంలో శ్రీనివాసరావు చూపును కోల్పోయినట్లు తెలిపారు.

ఆ సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం, విశాఖపట్నం వైసీపీ నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. తక్షణ స్పందన, ప్రజల మనిషి గణబాబు ఈసారి తన కుమారుడి ప్రమాదంపై ఎమ్మెల్యే గణబాబు వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించినందుకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాలలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ "నేనున్నాను" అనే ధైర్యం ఇస్తున్న నాయకుడు గణబాబు అని కొనియాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రజల మనిషి, మనసున్న మారాజు అని అభివర్ణించారు. ఈ ఘటన పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు ప్రజల సమస్యలపై చూపుతున్న స్పందనకు నిదర్శనంగా నిలిచింది.

# జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెంలో ఘనంగా బల్లల పండగ మహోత్సవం





శ్రీ తలుపులమ్మ తల్లి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెంలో శ్రీ తలుపులమ్మ తల్లి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బల్లల పండగ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ఉత్సవాలకు శోభ చేకూర్చారు. ఈ సందర్భంగా మాజీ వార్డు అధ్యక్షులు కామాకుల నాగేశ్వరావు విగ్రహానికి గణబాబు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. నాయకుల సమక్షంలో ఉత్సాహభరిత వేడుకలు

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వై. తిరుమలరావు, వార్డు కార్యదర్శి పాల శ్రీను, జిల్లా నాయకులు వాసుదేవరావు, మురళి పట్నాయక్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. సాంప్రదాయాల మధ్య భక్తి పరవశం, బల్లల పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉత్సవాలు సాగాయి. మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. సంఘం తరపున పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. బల్లల పండగ మహోత్సవం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలు సంఘ సభ్యులను అభినందించారు.

# జీవీఎంసీ 91, 92వ వార్డుల్లో అనుసంధాన రోడ్డు పనుల పర్యవేక్షణ





- మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ్ ప్రసాద్ హెచ్చరిక

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** అసమాన మార్కింగ్ ఇస్తే ధర్నా తప్పదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ్ ప్రసాద్ అన్నారు. ఆదివారం 91, 92వ వార్డుల్లో లక్ష్మీ నగర్ 4 కుళాయిలు నుండి కుమారి కళ్యాణ మండపం వరకు జరుగుతున్న అనుసంధాన రోడ్డు పనులను వార్డ్ అధ్యక్షులు గొర్ల అప్పలస్వామి నాయుడుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి, స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత అనుభవాన్ని గుర్తు చేసిన మాజీ ఎమ్మెల్యే ఈ సందర్భంగా మళ్ళ విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ఎన్ హెచ్-16 నుండి రత్నవారి వంటిల్లు మీదుగా బాజీ జంక్షన్ వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు ఎటువంటి వివాదాలు లేకుండా పూర్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అందరికీ న్యాయం జరిగేలా అప్పట్లో నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

సమాన మార్కింగ్ అందరికీ న్యాయం..

ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో కూడా హెచ్ టి ఎలక్ట్రికల్ లైన్లను మధ్యలో ఏర్పాటు చేసి, రెండు వైపులా సమానంగా మార్కింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎవరికీ అన్యాయం జరగకుండా, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం

"అధికారంలో ఉన్నామనే కారణంతో ఒక్కో చోట ఒక్కో విధంగా మార్కింగ్ ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే, ప్రజల తరఫున నేనే ముందుండి ధర్నా చేస్తానని మళ్ళ స్పష్టం చేశారు. ప్రజల హక్కుల విషయంలో రాజీ పడబోనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుక్క పైడిరాజు రెడ్డి, ఆళ్ల పైడిరాజు, బండారు శ్రీనివాసు, రేఖ ఉషారాణి, బోర గీతారెడ్డి, సూరిశెట్టి అనిల్, కాళ్ల వీరరాజు, రాజశేఖర్, చుక్క శ్రీదేవి, వాసా శ్యామల, నీలపు లోకేష్ రెడ్డి, చింతల గణపతి, చుక్క అప్పలరెడ్డి, స్పందన బాబురావు, హ్యాండ్, సంతోష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా, 91, 92 వార్డుల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు సమానత్వంతో, పారదర్శకంగా సాగాలని మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ్ ప్రసాద్ స్పష్టం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలపై పోరాటానికి సిద్ధమని ఆయన వెల్లడించడం గమనార్హం.

# వార్షిక జాతరలో అన్న సమారాధనకు శ్రీకారం



దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ ఎరుకమాంబ అమ్మవారి వార్షిక జాతర మ హోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావర ణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఆలయ గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, అలంకరణను తిలకించా రు. అనంతరం జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కౌంటర్‌ను ప్రారంభిం చి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించి వారి అభిమానం పొందారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ వారి కృపాకటాక్షాలతో జాతర ఉత్సవాలు విజ యవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భక్తుల సహకారం, నిర్వాహకుల కృషితో ఈ వేడుకలు మరింత వైభవంగా నిర్వహించగలి గామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జాతరను ఇంకా ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామ ని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ



**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ పాలనపై సింహస్వప్నంగా నిలిచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 175వ వర్ధంతి వేడుకలను అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించబడింది. అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది సమిష్టిగా పాల్గొని వీరుడి త్యాగాలను స్మరించుకున్నారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ రాయలసీమ గడ్డపై పరాయి పాలనను ధైర్యంగా ఎదిరించిన మహావీరుడు నరసింహారెడ్డని కొనియాడారు.

తక్కువ సైనిక బలం ఉన్నప్పటికీ, ప్రజా మద్దతుతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికించిన ఘనత ఆయనదని పేర్కొన్నారు. తెలుగు వారి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన తొలి యోధుల్లో ఆయన ఒకరని తెలిపారు. నేటి తరానికి ఆయన పోరాట పటిమ, దేశభక్తి ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అని గుర్తుచేశారు. వారి ఆశయాలకు అనుగుణంగా పోలీసులు అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది

ట్రాఫిక్ విభాగ ప్రతినిధులు స్వాతంత్ర్య యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన దిశగా సేవాభావంతో ముందుకు సాగాలని పోలీస్ శాఖ ప్రతిజ్ఞ చేసింది.ఎ

# బాజీ జంక్షన్‌లో ఘనంగా కోదండ రామాలయం తీర్థ మహోత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకుడు బెహరా భాస్కరరావు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 22 :** గ్రేటర్ విశాఖ, జీవీఎంసీ 91వ వార్డు, చిన బుచ్చి రాజుపాలెం, బాజీ జంక్షన్ ప్రాంతంలో శ్రీ కోదండరామ సేవా సంఘం ఆధ్వర్యంలో కోదండ రామాలయం తీర్థ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఈ ఉత్సవాలకు జనసేన నాయకుడు బెహరా భాస్కరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన అర్చనలు, అభిషేకాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సత్సంబంధాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా, సామాజిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గేదెల మురళీకృష్ణ, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, తంబిరెడ్డి, ఊటపల్లి గోవిందు, యు.రాజు తదితరులు పాల్గొన్నారు. శ్రీ కోదండరామ సేవా సంఘం సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాలను విజయవంతం చేశారు. భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. భక్తి గీతాలు, హారతులు, తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. నిర్వాహకులు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహోత్సవాలు గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను మరింత బలపరిచాయి.

# దేవుడితో వైసీపీ నీచ రాజకీయం

## కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మీడియా సమావేశంలో ఘాటు వ్యాఖ్యల

**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 22 పెన్ పవర్.** దేవుడుతో వైసిపి నీచ రాజకీయమా కురుపాం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.హిందూ మత విశ్వాసాలు,సంప్రదాయాలు, సంస్కృతిపై జగన్ రెడ్డి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు భక్తి కూడా లేదని,భయం కూడా లేదని ఆరోపించారు.దేవదేవుడిని సైతం రాజకీయాలకు వాడుకునే నీచ స్థాయికి వైసీపీ నేతలు దిగజారారని మండిపడ్డారు.శాసన మండలిలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఫోటోలతో చెప్పులు,షూలు వేసుకొని నినాదాలు చేయించడం హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలు,ఆచారాల పట్ల జగన్ రెడ్డికి మొదటినుంచి చిన్నచూపే ఉందని విమర్శించారు.శ్రీవారి ప్రసాదంలో కల్తీ,పరకామణిలో అక్రమాలు,టీటీడీ ఆస్తుల దుర్వినియోగం,విఐపీ బ్రేక్ దర్శన టికెట్ల బ్లాక్ మార్కెట్,తలనీలాల అక్రమ రవాణా వంటి ఘటనలు వైసీపీ పాలనలోనే జరిగాయని ఆరోపించారు.రామతీర్థం ఘటనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది దేవాలయాలపై దాడులు జరిగినా,ముఖ్యమంత్రిగా ఒక్కరోజు కూడా జగన్ రెడ్డి ప్రత్యక్షంగా వెళ్లిపరిశీలించలేదని తెలిపారు.బ్రహ్మోత్సవాల సమయంలో సంప్రదాయం ప్రకారం సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించకపోవడం,డిక్లరేషన్ లేకుండా తిరుమల పర్యటనలు చేయడం హిందూ సంప్రదాయాలకు విరుద్ధమని పేర్కొన్నారు.అన్యమతస్తుల నియామకాలు,టీటీడీ వనరుల దారి మళ్లింపు,ప్రసాదం,దర్శనాల ధరల పెంపు వంటి చర్యలతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని అన్నారు.రాష్ట్రంలో బలవంతపు మతమార్పిడులు,వేలాది దేవాలయ ట్రస్టుల నిర్వీర్యం,సామాజిక న్యాయమనే ముసుగులో ఒకే వర్గానికి అధికారం కట్టబెట్టడం వంటి చర్యలతో జగన్ రెడ్డి పాలన హిందూ వ్యతిరేకంగా సాగిందని విమర్శించారు.దేవదేవుడితో రాజకీయ ఆటలు ఆడిన ఫలితంగానే ఎన్నికల్లో వైసీపీ పతనమైందని,అయినా జగన్ రెడ్డికి సిగ్గు,బుద్ధి రాలేదని ఆమె వ్యాఖ్యానించారు.అన్ని మతాలను గౌరవించడం నేర్చుకోవాలని,చేసిన తప్పులను ఒప్పుకొని దేవునికి క్షమాపణ వేడుకుంటేనే జగన్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని కురుపాం ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్,తో రెండుగృహాలు అగ్నికు ఆహుతి



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఫిబ్రవరి.22** :మండలంలోని మెద్దులగూడెం గ్రామానికి చెందిన సోడి శరత్,కుమార్,సోడి సరోజిని వారి రెండు గృహాలు ఆదివారం మధ్యాహ్నం నాలుగుగంటల సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్,తో పూర్తిగా అగ్నికుఆహుతి కావడంజరిగింది.ఈసమాచారం తెలుసుకున్న రెవెన్యూ శాఖ సిబ్బంది.హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని,ముందుగా అగ్ని భాదితులను పరామర్శించారు. అనంతరంల అగ్ని ప్రమాదం జరిగిన గృహాలకు రెవెన్యూ శాఖ సిబ్బంది.గృహాలు ఆస్తి నష్టాన్ని అంచనా వేశారు. అగ్నిభాదితులు గృహాలు,గృహాలు ఉన్నధాన్యం,బంగారం నగదు సామాగ్రి,ద్విచక్ర వాహనం,గృహము ఉన్న వంట సామాగ్రి,నిత్యవసర వస్తువులు కట్టుకొనే దుస్తులు అగ్ని కు ఆహుతి,కావడంతో ఆకుటుంబాలు రహదారిపై పడ్డా రు.వ్యవసాయం పనులు సమయం కావడంతో గృహాలలో ఎవరు లేకపోవడంతో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్,తో అగ్ని ప్రమాదం జరిగింది.అంటూఆరోపించారు.గ్రామస్తులు గృహాల మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని,గృహాల భాదితులు మెర పెట్టుకు న్నారు.

## భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులు పొందాలి



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 22;** భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులు పొంది ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని మండపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె.శివ నాగమల్లేశ్వరరావు అన్నారు. ఆలమూరులోని శ్రీజనార్ధనస్వామి ఆలయంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన కార్మికుల వివరాలు సేకరించి అర్హులైన వారందరికీ గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఈశ్రమ కార్డు ఆవశ్యకత, ప్రధాన మంత్రి శ్రమ యోగి మంధన్ పెన్షన్ స్కీం గురించి వివరించారు. గతంలో గుర్తింపు కార్డులు పొందిన కార్మికులు రెన్యువల్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే సత్వరమే కార్మికశాఖను సంప్రదించాలని కోరారు.

## రాజానగరంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం..



- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..
- ప్రతి జనసేన కార్యకర్త క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోండి..

**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 22:** రాజానగరంలో మాధవి ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సంవత్సరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టాలని ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పోటీ చేసే జనసేన అభ్యర్థి కచ్చితంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు ఉండాలని తను ఎప్పుడు జనసేన కార్యకర్తగానే పనిచేస్తానని ఎమ్మెల్యే జన సైనికులకు తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తగా ఉన్నప్పుడు నన్ను నా కుటుంబాన్ని ఎంతగానో ఇబ్బందులు పెట్టారని అన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గుర్తిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో 3 మండలాల నుండి అభ్యర్థులను పవన్ కళ్యాణ్ దగ్గర తీసుకుని వెళ్లి సత్కరించే కార్యక్రమం చేపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరుటూరి కృష్ణమూర్తి మృతితో సీనియర్ నేతను కోల్పోయాం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ పిభ్రవరి 22:** ఆత్రేయపురం మండలం అంకంపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ర్యాలి సొసైటీ మాజీ ఛైర్మన్ కరుటూరి కృష్ణమూర్తి మృతి పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మరణ వార్త తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే అంకంపాలెం చేరుకుని కృష్ణమూర్తి భౌతిక కాయంపై టిడిపి జెండా కప్పి నివాళులు అర్పించారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. 1987లో ర్యాలి సొసైటీ అధ్యక్షుడిగా పనిచేసి సొసైటీని రైతులకు దగ్గర చేసిన నాయకుడిగా గుర్తు చేశారు.కరుటూరి కృష్ణమూర్తి మరణంతో పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నేతను కోల్పోయిందని పేర్కొన్నారు. అనంతరం పితృవియోగంతో బాధపడుతున్న ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు మరియు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## చింతపల్లి ఏపీఎఫ్‌డీసీ కాఫీ తోటల్లో తగ్గిన మిరియాల దిగుబడి





**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి/ గూడెం కొత్త వీధి,ఫిబ్రవరి 22:** ఆంధ్ర ప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి డివిజన్‌లో సాగవుతున్న కాఫీ తోటల్లో అంతర పంటగా పెంచుతున్న మిరియాల దిగుబడి 202526 సంవత్సరానికి గణనీయంగా తగ్గింది.గత 202425 ఆర్థిక సంవత్సరంలో చింతపల్లి డివిజన్ పరిధిలో సుమారు 50 మెట్రిక్ టన్నుల మిరియాలు దిగుబడి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ప్రస్తుత సంవత్సరంలో మిరియాల దిగుబడి భారీగా తగ్గినట్లు తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలోని కాఫీ రైతులతో పాటు కాఫీ బోర్డు ఆఫ్ ఇండియాకు కూడా ఈ తగ్గుదల ప్రభావం చూపుతోంది. వాతావరణ మార్పులే దిగుబడి తగ్గుదలకు ప్రధాన కారణమని కాఫీ బోర్డు అధికారులు పేర్కొంటున్నారు. అనిశ్చిత వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు, పుష్పించు దశలో వచ్చిన వాతావరణ ప్రతికూలతలు పంటపై ప్రభావం చూపినట్లు సమాచారం. మిరియాలు కాఫీ తోటల్లో ముఖ్యమైన అంతర పంటగా ఉండటంతో, దిగుబడి తగ్గుదల కారణంగా ఏపీఎఫ్‌డీసీకి ఆదాయం తగ్గే అవకాశముందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం సంస్థ ఆర్థిక స్థితిపై పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## స్వర్ణ, రజిత పతకాలు సాధించిన అన్నదేవరపేట ఏపీజే అబ్దుల్ కలామ్ విద్యార్థులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 22:** నిడదవోలులో జరిగిన కరాటే పోటీల్లో మండలంలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన ఏపీజే అబ్దుల్ కలాం స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. స్వర్ణ, రజిత పథకాలు సాధించారని డైరెక్టర్ డి.స్వామి తెలిపారు. రాష్ట్రస్థాయి కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా తమ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ ఉదయ్ సంతోషం వ్యక్తం చేశారు.

## గోపా గంగాజలం మృతి పట్ల సంతాపం

## కుటుంబాన్ని పరామర్శించిన బండారు శ్రీనివాస్



**ఆత్రేయపురం, పెన్ పవర్, ఫిబ్రవరి22;**ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన గోపా గంగాజలం మృతి పట్ల కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మెర్లపాలెంలోని గంగాజలం స్వగృహానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.

గంగాజలం కుమారుడు, జనసేన పార్టీ నాయకుడు గోపా మనోహర్‌ను ప్రత్యేకంగా పరామర్శించి పార్టీ తరపున పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. గంగాజలం సేవలను స్మరించుకుంటూ ఆయన గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చేకూరి కృష్ణంరాజు, నాయకులు తోట స్వామి, మెర్ల నాగేశ్వరరావు, పుత్ర సాయి, మద్దూరి రామకృష్ణ, బందుల గవరయ్య, దొంగ సుబ్బారావు, రంకిరెడ్డి వినయ్, ప్రేమ సుందరి తదితరులు పాల్గొని కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## మైనర్ల వాహనాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

తల్లిదండ్రులకు కౌన్సిలింగ్



**ఆత్రేయపురం పెన్ పవర్ పిబ్రవరి 22:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల తో మైనర్లు వాహనాలు నడపకుండా చర్యలు చేపట్టారు. రామచంద్రాపురం డీఎస్పీ రఘువీర్, రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాము సిబ్బందితో కలిసి ఆదివారం ఆత్రేయపురం సెంటర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.వాహనాలు నడుపుతున్న మైనర్ యువకులను గుర్తించి వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించి, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని కఠినంగా సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ర్యాలి బుడతడి సాహసం మామూలుగా లేదుగా!

- డ్రగ్స్ రహిత సమాజం కోసం ఆరు సంవత్సరాల బాలుడి వినూత్న ర్యాలీ





**ఆత్రేయపురం పెన్ పవర్ పిబ్రవరి 22:**ర్యాలి గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఆరు సంవత్సరాల బాల ఇంద్రజాలికుడు రుషిత్ చేపట్టిన వినూత్న కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని గాంధీ విగ్రహానికి ఖద్దర్ మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన ఈ చైతన్య ర్యాలీని ప్రారంభించాడు.ప్రపంచ ఇంద్రజాలకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్లపై కరాచీ రవ్వ వేసుకుని గంతలు కట్టి బైక్‌పై గ్రామంలోని ప్రధాన వీధులలో తిరుగుతూ "యువత మేలుకో డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అంటూ సందేశం ఇచ్చాడు. చిన్న వయసులోనే సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన రుషిత్‌ను గ్రామ ప్రజలు అభినందించారు.

ఈ సందర్భంగా మ్యాజిక్ కళాకారుడు శ్యామ్ జాదుగర్ మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించడం అత్యవసరమని, చిన్నారుల నుంచే చైతన్యం వస్తేనే భవిష్యత్ తరాలు రక్షితమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్, సీత, శ్రీకాంత్, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బాలుడి ప్రయత్నాన్ని ప్రశంసించారు.

## పశు వైద్యాధికారిగా సాంబమూర్తి



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 22;**ఆలమూరు మండలంలోని మడికి గ్రామీణ పశు వైద్యశాలలో వైద్యాధికారిగా ఈ సాంబమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఆయన మండపేటలో నున్న రాష్ట్ర పశుసంవర్ధక శిక్షణా కేంద్రంలో జూనియర్ పశు వైద్యాధికారిగా పని చేస్తూ బదిలీపై స్థానిక పశు వైద్యశాలకు వచ్చారు. పాడి రైతుల అభ్యున్నతికి, పశు ఘనాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఆదివారం పశు వైద్యాధికారి సాంబమూర్తి పేర్కొన్నారు.

## మందేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ పూసపాటితో సమావేశం





**గోదావరి పుష్కరాలకు సిద్ధంగా మందపల్లి దేవస్థానం రూ.3 కోట్ల తైలాభిషేక మండపాలకు ఆమోదం**

**కొత్తపేట,పెన్ పవర్, ఫిబ్రవరి22;**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మందేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం ఆదివారం విజయనగరం కోటలో నిర్వహించబడింది. దేవస్థానం ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు, చైర్మన్ పూసపాటి అశోక గజపతి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యం వహించారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ, నిత్య పూజా విధానాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈఓ సురేష్ బాబు సమగ్ర నివేదికను చైర్మన్ కి సమర్పించారు. ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, మాస్టర్ ప్లాన్ అమలు, భక్తుల సౌకర్యాల విస్తరణపై పలు సూచనలు చేశారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రూ.3 కోట్ల వ్యయంతో తైలాభిషేక మండపాల నిర్మాణానికి సంబంధించి ఆన్లైన్ టెండర్లను పరిశీలించి ఆమోదించారు. అదనంగా పలు అజెండా అంశాలను కూడా చర్చించి ఆమోదించారు.ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, నేరెడుమిల్లి ఏడుకొండలు, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంత లక్ష్మి, శ్రీనివాస్, దేవపాటి వెంకటేశ్వరరావు, తణుకు వీరభద్రరావు, కముజు స్వప్న, గోవిందరావు తదితరులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. మందపల్లి గ్రామ ఎంపీటీసీ సిద్ధంశెట్టి సత్యనారాయణ చైర్మన్ వారిని కలిసి దేవస్థానాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు.

## ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట.





-ఆలయం వద్ద భారీ అన్నదానం.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి, 22:** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ఉన్న అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు, విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, కిర్లంపూడి ఎంపీపీ, తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, ప్రముఖ పారిశ్రామికవేత్తలు గణేశుల రాంబాబు, గణేశుల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చిన్నబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కాళ్ల వెంకటేష్, కిర్లంపూడి మాజీ సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి,శరకణం భద్రం,పెంటకోట శ్రీరాములు, వేగి రామకృష్ణ, దాడిచిన బుజ్జి, దాడి పెద్దబుజ్జి,గౌతు చిన్న,కిర్లంపూడి, చిల్లంగి,జగపతినగరం, రాజుపాలెం,రామకృష్ణాపురం చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదములు స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కన్నబాబు స్నేహితులు, భక్తులు చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త, అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు, పెద్దలకు, భక్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరాటే పోటీల్లో సత్తా చాటిన ఉమర్ అలీషా స్కూల్ విద్యార్థులు

-అభినందించిన స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్.




**కిర్లంపూడి,పెన్ పవర్, ఫిబ్రవరి22:**రామచంద్రపురంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటేఛాంపియన్‌షిప్2026పోటీల్లో కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచారని ఆ స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలియజేశారు.కరాటే మాస్టర్ పి బుజ్జి ప్రోత్సాహంతో ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సిహెచ్.దత్త సురేష్,వి.వీరనాగు,ఎ.నరేష్,టి.పూజిత,బి.సుమ శ్రీ లు సత్తా చాటినట్లు వారు తెలిపారు.ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు.విద్యార్థుల కృషిని అభినందిస్తూ పాఠశాల నూతన యాజమాన్యం ఆకుల నవీన్,శీతల రవి,ఆకుల కృష్ణ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.విద్యార్థుల విజయం పట్ల తల్లితండ్రులు,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేశారు.

## స్వచ్ఛ రథం టాక్టర్ ప్రారంభించిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 22:** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద చేపడుతున్న వివిధ పనుల ద్వారా వృత్తాకార ఆర్థిక వ్యవస్థను పునర్నిర్వచిస్తున్నామని, గ్రామాలు శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యంగా ఉండాలని దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛంధ్ర తీసుకువచ్చాయని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ కి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం నూతన టాక్టర్ ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటా చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన పుష్ కార్టులు, ఈ-ఆటోలను కూడా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తున్నారని. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో 100 శాతం మేర ఇంటింటా చెత్త సేకరణ జరిగే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భవన్నారాయణ ఆలయ నిర్మాణానికి 30 లక్షలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి ,22:**మండల కేంద్రమైన గండేపల్లిలో భవన్నారాయణ ఆలయం నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకరించాలంటూ గండేపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ స్వగ్రామమైన ఇర్రిపాక లో ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 30 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. వీరి వెంట గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, యలమాటి కాశి, చాగంటి వీర వెంకట సత్యనారాయణ, మాచిన బాబురావు, ఇప్పర్ల బాబి, పైల వెంకన్న, మాగంటి బాబి, చిటికెల కన్నబాబు, పద్మశాలి సంఘ అధ్యక్షులు నేమాల దుర్గారావు తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు

## నవ జనార్ధన ఆలయంలో శ్రీకృష్ణ పరివార్ సేవా సంఘం ఆధ్వర్యంలో భగవద్గీతా పఠనం



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 22;**ఆలమూరు జనార్ధన స్వామి ఆలయంలో ఆదివారం కాకినాడ శ్రీకృష్ణ పరివార్ సేవా సంఘం ఆధ్వర్యంలో భగవద్గీతా పారాయణ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఆలయాల్లో భగవద్గీత పారాయణం ఆధ్యాత్మిక శక్తిని మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని శ్రీకృష్ణ పరివార్ సేవా సంఘం సభ్యులు తెలిపారు. గతంలో హర్యానాలోని కురుక్షేత్ర, కాశీ, అయోధ్య,ధర్మస్థల, ఉడిపి తదితర క్షేత్రాలలో తమ సంఘం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం నిర్వహించినట్లు వారు తెలిపారు. తమ సంఘంలో 1000 మంది వరకు సభ్యులు ఉన్నారని తెలిపారు. నేటి పారాయణానికి 60 మంది సభ్యులు హాజరైనట్లు తెలిపారు. తిరుమలలో నాదనీరాజనం కార్యక్రమంలో ఉదయాస్తమాన పారాయణ నిర్వహించినట్లు తెలిపారు. నారద మహర్షి చేత ప్రతిష్టించబడిన శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో భగవద్గీత పారాయణం చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. శ్రీకృష్ణ సేవా సంఘం సభ్యులకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికి, భగవద్గీత పఠనం కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com